క్లుప్తంగా

పరామర్శ..



మోహన్‌రావును పరామర్శిస్తున్న మామిడి శ్రీకాంత్

పాతపట్నం: మండలంలోని లాబర గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సురవరపు రమణమూర్తి తండ్రి మోహనరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర తూర్పుకాపు కుల విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ బుధవారం పరామర్శించారు. మోహన్‌రావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో డొల సతీష్, ఎస్.నాగరాజు, తిరుమల రావు, తదితరులు ఉన్నారు.

దివంజీపేటలో..



ముకుందరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస రూరల్: మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ బుధవారం పరామర్శించారు. దివంజీపేట గ్రామానికి చెందిన పాగిరి ముకుందరావు ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు. అక్కులపేటలో ఇటీవల మృతి చెందినవారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పార్టీ నాయకులు బొడ్డేపల్లి రవికుమార్ ఉన్నారు.

రూ.లక్ష విరాళం

హిరమండలం: మండల కేంద్రంలోని దేవర శెట్టి వీధిలో సత్యసాయి మందిరం నిర్మాణానికి స్థానిక దమయంతి ఫిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం రూ.లక్ష అందించింది. మందిరం కన్వీనర్ అంధవరపు అబ్బాయికి రూ.లక్షను ఫిల్లింగ్ స్టేషన్ అధినేతలు అంధవరపు వీరవెంకటసత్యనారాయణమూర్తి, శివకుమార్ అందించారు. మందిరం కమిటీ సభ్యులు ఊన్న వెంకటరమణ, అంధవరపు సంతోష్‌కుమార్ గుప్తా, కూర్మనాథస్వామి, ఏవీ బుచ్చాబ్బాయి తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలో కొట్లాట

పోలాకి: మండలంలోని గాతలవలస పంచాయతీ పరిధి రాళ్లగోదాయివలస గ్రామంలో బుధవారం రాత్రి ఓ వివాహ వేడుకలో జరిగిన కొట్లాటలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల తెలిసిన వివరాల ప్రకారం.. చెల్లాయివలస గ్రామానికి చెందిన వధువు తరఫు బంధువులు, రాళ్లగోదాయివలసలోని వరుడు తరఫు బంధువుల మధ్య ఊరేగింపు సమయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. వధువు సోదరుడు బాలకృష్ణతోపాటు మరికొందరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలాకి ఎస్‌ఐ రంజిత్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కొవ్వొత్తుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

పాతపట్నం: కశ్మీర్‌లో ఉగ్రదాడిని ఖండిస్తూ.. మృతుల ఆత్మకు శాంతి కలగాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పాతపట్నం అంతరాబ కూడలిలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. ప్రదీప్ మాట్లాడుతూ ఉగ్రవాద దాడిని వైఎస్సార్‌సీపీ ఖండిస్తుందన్నారు. పర్యాటకులను కాపాడాలన్నారు. పార్టీ నాయకులు పనుకు మోహన్, తూలుగు ప్రవీణ్, గోకవలస రాము, టంకాల సుధాకర్, మజ్జి వరదరాజు, చింతాడ త్రినాథరావు, పెద్దింటి నగేష్, పైల బోగేష్, పిన్నింటి ఫల్గుణరావు పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

సారవకోట: మండలంలోని చీడిపూడి ప్రాథమిక పాఠశాలకు పలు గ్రామాలకు చెందిన దాతలు 12 సిమెంట్ బెంచీలను బుధవారం అందజేశారు. పాఠశాల ఆరుబయట విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా వీటిని ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం పాటోజు శ్రీనివాసరావు తెలిపారు. ఈ బెంచీలను ఎంఈఓలు ఎం.వి.రమణ, భూలక్ష్మి ప్రారంభించారు.

కంప్యూటర్ల అందజేత

హిరమండలం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994–95లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఐదు కంప్యూటర్లను హెచ్‌ఎం టీ.కేశవరావుకు బుధవారం అందజేశారు. కంప్యూటర్ ల్యాబ్‌కు తమవంతు సాయం అందించినట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు తెలిపారు. పూర్వ విద్యార్థులను ఎంఈఓ రాంబాబు, హెచ్‌ఎం కేశవరావు అభినందించారు. కంప్యూటర్ ఫ్యాకల్టీ రమేష్‌కుమార్, మోహన్‌రావు, కామేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

కొత్తూరు: మండలంలోని మాతల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జ్ఞాన సరస్వతి దేవీ విగ్రహాన్ని హెచ్‌ఎం రమణమూర్తి ఆవిష్కరించారు. శారద సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విగ్రహాన్ని గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు పలువురి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు.

సత్తా చాటారు

పాతపట్నం: ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో సర్కారు పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. మండలంలోని జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత, కేజీబీవీ, ప్రభుత్వ మోడల్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, జీటీడబ్ల్యూఏహెచ్ఎస్ పాఠశాలల్లో పదవ తరగతిలో 751 మందికి 597 మంది (79.49 శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ–2 సి.హెచ్.తిరుమలరావు తెలిపారు. రొంపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డొల మనోహర్‌కు 593 మార్కులు, తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.సాయి కిశోర్ నాయుడుకు 587 మార్కులు, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (గురుకులం) పాఠశాలలో 75 మందికి 75 మంది 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన కుంచి కీర్తనకు 587 మార్కులు సాధించారన్నారు. పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఉషారాణి పుల్‌లెక్టు 579 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎ.రోహిత్ సాయికు 578 మార్కులతో పాసయ్యారు.



కుంచి కీర్తన (587)



ఎ.రోహిత్ సాయి (578)



రొంపివలస హైస్కూల్ టాపర్ మనోహర్‌కు స్వీట్ తినిపిస్తున్న ఎంఈజీ తిరుమలరావు

ఎల్.ఎన్.పేట మండలంలో..

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం పాఠశాలలకు చెందిన బాలికలే టాపర్లుగా నిలిచారు. మండలంలోని ఐదు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక ప్రైవేట్ పాఠశాల నుంచి 272 మంది విద్యార్థులు పది పరీక్షలు రాశారు. వీరిలో 216 మంది ఉత్తీర్ణులు అయ్యారని (79 శాతం) ఎంఈఓ–2 కె చంద్రమౌళి తెలిపారు. కొమ్మువలస జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 26 మందికి 23 (88 శాతం) మంది పాసయ్యారు. ఈ పాఠశాలలో ఎస్ జాహ్నవి (569 మార్కులు), వి మీనాక్షి (556 మార్కులు) సాధించారు. లక్ష్మీనర్సుపేట కేజీబీవీలో 41 మందికి 35 (85.36 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్ ప్రగతి (555 మార్కులు), ఆర్.ఆఖిల (540 మార్కులు) సాధించారు. లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 87 మందికి 63 మంది (72 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. పి.దీపిక (546 మార్కులు) సాధించారు. కరకవలస జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 63 మందికి 45 మంది (71 శాతం) మంది, పూశాం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 31 మందికి 30 మంది (97 శాతం), రావిచంద్రి జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 15 మందికి 13 మంది (87 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు.తురకపేట సెంటర్‌లోని ఎస్.వి.స్కూల్ నుంచి 9 మందికి 7 మంది (78 శాతం) పాసయ్యారు. వీరిలో బి.గాంధీ రామ్ నాయుడు (562 మార్కులు) సాధించారు.



ఎస్.జాహ్నవి (569)

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. 591 మార్కులతో నీలాపు జ్యోత్స్న(కొసమాల పాఠశాల) మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 587 మార్కులతో కె.శ్యామ్ సుందర్ (పెద్ద పద్మాపురం పాఠశాల) రెండవ స్థానంలో నిలిచాడు. మండలంలోని నేలబొంతు గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు 14 మంది, మెళియాపుట్టి కేజీబీవీ విద్యార్థులు 33 మంది శత శాతం ఉత్తీర్ణులయ్యారు.



నీలాపు జ్యోత్స్న (591)



కె. శ్యామ్ సుందర్ (587)

కొత్తూరు మండలంలో..



బి.హరిణిని (591) సత్కరిస్తున్న ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు, హెచ్‌ఎం నరసింహం



లుకలాపు లావణ్య (588)

జామి శ్రావ్య (585)

బోడసింగి వంశీ (580)

కొత్తూరు: మండలంలోని మెట్టూరు జెడ్పీ ఉన్న పాఠశాలకు చెందిన బర్రి హరిణికి 591 మార్కులు రావడంతో ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు, హెచ్‌ఎం డీఎల్ నరసింహం, ఉపాధ్యాయులు అభినందించారు. మెట్టూరు జెడ్పీ పాఠశాల నుంచి 129 మందికి 104 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన లుకలాపు లావణ్య మార్కులు 588. జామి శ్రావ్య 585 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. కడుము జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 48 మందికి 38 మంది, కురిగాం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 18 మందికి 10 మంది పాసయ్యారు. కొత్తూరు జీహెచ్ఎస్ నుంచి 123 మందికి 79 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.గౌతమ్ 571 మార్కులు సాధించారు. కుంటిభద్ర జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 34 మందికి 25 మంది, నివగాం జెడ్పీహెచ్ఎస్ నుంచి 101 మందికి 78 మంది పాసయ్యారు. బోడసింగి వంశీ 580 మార్కులతో సత్తాచాటారు. మాతల జెడ్పీహెచ్ఎస్ నుంచి 50 మందికి 38 మంది, కేజీబీవీ నుంచి 42 మందికి 32 మంది, లబ్బ గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి 17 మందికి 12 మంది, గొట్టిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల నుంచి 25 మందికి 14 మంది పాసయ్యారు.



పి.గౌతమ్ (571)

సారవకోట మండలంలో..

సారవకోట: పదో తరగతి ఫలితాలలో మండలంలో 83 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ రమణ తెలిపారు. మండలం నుంచి 451 మంది విద్యార్థులకు 373 మంది ఉత్తీర్ణులయ్యారు. అలుదు ఉన్నత పాఠశాలకు చెందిన కొల్లి శ్రీలత 586 మార్కులు, చిన్న కిట్టాలపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.యువశ్రీ 581 మార్కులు సాధించారు. సారవకోట కేజీబీవీకి చెందిన నెల్లిపర్తి హన్సిక 571, బుడితి ఉన్నత పాఠశాలకు చెందిన పంగ ఉదయశ్రీ 576 మార్కులతో పాసయ్యారు. సారవకోటలోని నవతేజ పాఠశాలకు చెందిన రావాడ అనిత 591 మార్కులతో ఉత్తీర్ణత చెందారు.



కొల్లి శ్రీలత (586)



ఎం.యువశ్రీ (581)

హిరమండలంలో..

హిరమండలం: మండలంలో 284 మంది విద్యార్థులకు 259 మంది ఉత్తీర్ణత సాధించారు. హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 107 మందికి 94 మంది (87 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పి.షర్మిల పూజిత 582 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఎ.భరత్ 579 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం టి.కేశవరావు తెలిపారు. కేజీబీవీలో 39 మందికి 38 మంది పాసయ్యారు. వి.విజయ 565 మార్కులు, పి.ప్రవళిక 562 మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ ఎస్.కృష్ణవేణి తెలిపారు. అవలంగి జెడ్పీహెచ్ఎస్‌లో 32 మందికి 30 మంది పాసయ్యారు. తంప జెడ్పీహెచ్ఎస్‌లో 17 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారు. 580 మార్కులతో బి.దిలీప్ పాసయ్యారు. గులుమూరు జెడ్పీహెచ్ఎస్‌లో 43 మందికి 37 మంది, భగిరథీపురం జెడ్పీహెచ్ఎస్‌లో 18 మందికి 18 మంది ఉత్తీర్ణత సాధించారు. సన్ స్కూల్, శాంతినికేతన్ ప్రైవేట్ పాఠశాలల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎ.అనుదీప్ 570 మార్కులు, ఎ.గోపిచంద్ 567 మార్కులతో సన్ స్కూల్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. శాంతిని కేతన్‌లో పి.మేఘన 573 మార్కులు, సి.హెచ్.గణశ్యామ్‌చరణ్ 530 మార్కులు సాధించారు.



బి.దిలీప్ (580)

వి.విజయ (565)

పి.షర్మిల పూజిత (582)

ఎ.భరత్ (579)



హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూజిత, భరత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జయకేతనం..

ఆమదాలవలస: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఆమదాలవలస పట్టణంలోని మెట్టక్కివలసలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన గున్న నేహ 600 మార్కులకు 589 మార్కులు సాధించి మండలం, మున్సిపాలిటీలో ప్రథమ స్థానంలో నిలిచింది. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్ నుంచి 255 మంది విద్యార్థులకు 217 మంది పాసయ్యారు. గురుగుబెల్లి జస్వంత్ 588 మార్కులు, జయహర్షవర్ధన్ 588 మార్కులు, సువ్వారి జనచైతన్య 587 మార్కులు సాధించారు. గేటు మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన ఎస్.ప్రవల్లిక 537 మార్కులు, పి.సంధ్య 532 మార్కులతో పాసయ్యారు. ఆమదాలవలస పట్టణంలోని భవిత స్కూల్‌కు చెందిన కె.తారకేశ్వరి 586 మార్కులు, ఎం.ఆదిత్య 584 మార్కులు సాధించారు. కె.చాందిని 567, కె.శ్రీకాంత్ 551 మార్కులతో పాసయ్యారు. 16 మంది విద్యార్థుల్లో 11 మంది 500 మార్కులకు పైబడి సాధించారు.




గురుగుబెల్లి జస్వంత్ (588)

జయ హర్షవర్ధన్ (588)

సువ్వారి చైతన్య (587)

కె.తారకేశ్వరి (586)

ఎం.ఆదిత్య (584)



లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థిని అభినందిస్తున్న హెచ్‌ఎం రామకృష్ణ, తదితరులు

బూర్జ మండలంలో..

బూర్జ: మండలంలో 11 ప్రభుత్వ పాఠశాలల్లో 464 మంది విద్యార్థులకు 411 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు ఎన్.శ్యామసుందరరావు, బి.ధనుంజయరావు తెలియపారు. తోటవాడ జెడ్పీ హైస్కూల్‌లో 53 మందికి 42 మంది, ఓ.వి.పేటలో 28 మందికి 23 మంది, గుత్తావల్లిలో 30 మందికి 24 మంది, కొల్లివలస కేజీబీవీలో 48 మందికి 47 మంది, పాలవలస జెడ్పీహైస్కూల్‌లో 61 మందికి 55 మంది, మామిడివలసలో 8 మందికి ఆరుగురు, కొల్లివలస డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులంలో 75 మందికి 70 మంది, ఓ.వి పేట ఏపీ మోడల్ స్కూల్‌లో 100 మందికి 95 మంది, ఉప్పినివలస జెడ్పీహైస్కూల్‌లో ఏడుగురికి ముగ్గురు, కే.కే రాజపురం జెడ్పీ హైస్కూల్‌లో 30 మందికి 24 మంది, బూర్జలో 25 మందికి 22 మంది ప్రభంజనం సృష్టించారు. ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన వావిలాపల్లి సృజన (590), నున్నగొప్పల దుర్గాప్రసాద్ (586) మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు అభినందించారు.



వి.సృజన (590)



ఎన్.దుర్గాప్రసాద్ (586)

ఆమదాలవలస రూరల్‌లో..

ఆమదాలవలస రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. కేజీబీవీకి చెందిన ఎ.జయశ్రీ (586), తొగరాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి కె.సుజాత (586) మార్కులు సాధించారు. జ్యోతిరావు పూలే పాఠశాల నుంచి ఎం.ఎండు కుమారి (582), దూసిపేట పాఠశాల నుంచి కె.మౌనిక (577), వంజంగి పాఠశాల నుంచి ఎస్ సుష్మిత (572) మార్కులతో సత్తా చాటారు.



ఎ.జయశ్రీ (586)



కె.సుజాత (586)

సరుబుజ్జిలిలో..

సరుబుజ్జిలి: మండలంలోని 8 ప్రభుత్వ, 2 ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించి మొత్తం 354 మంది విద్యార్థులకు 329 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు కె.శ్రీనివాసరావు, డి.బాలరాజు తెలిపారు. వీరిలో కొత్తకోట హైస్కూల్ విద్యార్థి కాగితాపల్లి జ్యోతికి 573 మార్కులు, కేరళ ఇంగ్లిషు మీడియం స్కూల్ నుంచి గేదెల తపస్వి 573, ఉప్పల జశ్వంత్ 569, వెంకటసాయి స్కూల్ నుంచి కొత్తకోట రవికిరణ్ 572, పురుషోత్తపురం హైస్కూల్ కందల రజని 559, బెండి అనుష్క 522 మార్కులు, గుగ్గిలి దుర్గాశంకర్ 525 సాధించారు. సరుబుజ్జిలి హైస్కూల్‌లో 29 మందికి 27, గోనెపాడులో 14 మందికి 14 మంది, కొత్తకోటలో 45 మందికి 41 మంది, పెద్దసవలాపురంలో ఆరుగురికి ఐదురుగు, రొట్టవలసలో 67 మందికి 60 మంది, పురుషోత్తపురంలో 23 మందికి 21 మంది, జీటీడబ్ల్యూఎస్ వెన్నెలవలసలో 61 మందికి 54 మదిం, కేరళ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో 41 మందికి 41, వెంకటసాయి విద్యా సంస్థల్లో 36 మంది 35 మంది ఉత్తీర్ణత సాధించారు.



జ్యోతిక (573)



విద్యార్థికి అభినందిస్తున్న కొత్తకోట హైస్కూల్ ఉపాధ్యాయులు

ప్రభంజనం

నరసన్నపేట: మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు సత్తా చాటారు. గుండవల్లిపేట మహాత్మా జ్యోతీరావు పూలే స్కూల్ విద్యార్థి పొట్నూరు కుశాల్ 593 మార్కులు సాధించారు. ఇదే స్కూల్‌కు చెందిన జీకే రంగా 590 మార్కులు, జి.రాజ్‌కిరణ్ 589 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సప్ప ప్రవీణ 587 మార్కులతో పాసయ్యారు. ఈ స్కూల్లో 145 మంది విద్యార్థులకు 102 మంది ఉత్తీర్ణులయ్యారు. మాకివలస ఉన్నత పాఠశాలలో 28 మందికి 23 మంది పాసయ్యారు. ఎస్.శ్యామల 590 మార్కులు సాధించారు. సుందరాపురం జెడ్పీహెచ్ఎస్‌లో 27 మందికి 23 మంది పాసయ్యారు. టి.దీక్షితాలక్ష్మి 577 మార్కులు సాధించారు. కంబకాయ స్కూల్లో 56 మందికి 47 మంది ఉత్తీర్ణత సాదించారు. పట్ట సురేష్‌కు 578 మార్కులు వచ్చాయి. బాడాం స్కూల్లో 23 మందికి 14 మంది పాసయ్యారు. లుకలాం స్కూల్లో 26 మందికి 21 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉర్లాం స్కూల్లో 88 మందికి 62 మంది పాసయ్యారు. కె. మిధున 571 మార్కులు సాధించారు. నరసన్నపేట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 39 మందికి 31 మంది ఉత్తీర్ణులయ్యారు. నరసన్నపేట బోర్డు స్కూల్లో 72 మందికి 48 మంది పాసయ్యారు. కె.మణికి 580 మార్కులు సాధించారు. సత్యవరం ఉన్నత పాఠశాలలో 41 మందికి 37 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.ధనుష్ 572 మార్కులు పొంది స్కూల్ టాపర్‌గా నిలిచారు. మడపాం స్కూల్లో 44 మందికి 37 మంది, బొరిగివలస స్కూల్లో 56 మంది 42 మంది పాసయ్యారు. నరసన్నపేట టౌన్‌లోని నారాయణ స్కూల్ విద్యార్థిని పి.సాహితి 597 మార్కులతో జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు.



పొట్నూరు కుశాల్‌కు స్వీట్ తినిపిస్తున్న తండ్రి



కె.శ్యామల (590)



సప్ప ప్రవీణ్ (587)



మాకివలసలో విద్యార్థిని శ్యామలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పోలాకి మండలంలో..



బాలికలకు అభినందిస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ

పోలాకి: ఏపీ మోడల్ స్కూల్ ఈదులవలస విద్యార్థిని రుంకు సుష్మిత 586 మార్కులు సాధించింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా శభాష్ అనిపించుకుంది. మోడల్ స్కూల్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు బాలికలే దక్కించుకున్నారు. వారిని పాఠశాల పి.ప్రిన్సిపాల్ ప్రవీణ, సిబ్బంది అభినందించారు. మండలంలో 532 మంది విద్యార్థులకు 394 మంది (74 శాతం)ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ శ్రీనివాసనాయక్ తెలిపారు. పోలాకి గ్రామానికి చెందిన తూలుగు యశస్విని (593), నందిగాం గ్రామానికి చెందిన నందిగాం గీతికారాజ్ (593), ప్రియాగ్రహారం ప్రగతి స్కూల్‌కు చెందిన ఎస్.సత్యతేజ (595), పి.మనోజ్ (591) మార్కులు సాధించారు.



రుంకు సుష్మిత (586)

తూలుగు యశస్విని(593)

నందిగాం గీతి కారాజ్(593)

ఎస్.సత్యతేజ (595)

పి.మనోజ్ (591)

జలుమూరు మండలంలో..

జలుమూరు: నగిరికటకం గ్రామానికి చెందిన రావాడ హేమ శిరిష 592 మార్కులు సాధించింది. కరవంజ మోడల్ స్కూల్‌లో చదివింది. ఎంఈఓలు బి.మాధవరావు, ప్రసాదరావు అభినందించారు. లింగాలవలస ఉన్నత పాఠశాలలో ఏడుగురికి ఏడుగురు ఉత్తీర్ణులయ్యారు. కరవంజ మోడల్ స్కూల్‌లో 80 మందికి 79 మంది ఉత్తీర్ణత సాధించారు.



రావాడ హేమ శిరిషను అభినందిస్తున్న ఎంఈఓలు

ఎస్‌వీఎస్ విజయ దరహాసం..

ఆమదాలవలస:ఆమదాలవలసలోని ఎస్‌వీఎస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి 594 మార్కులు సాధించి అదరహో అనిపించాడు. ఆదే పాఠశాలకు చెందిన బి.భవానిప్రసాద్ 587 మార్కులు, జె.కౌశిక్ 586 మార్కులు, పి.సాయి సురాజ్ 582 మార్కులు, ఎస్.వరుణ్ 580 మార్కులు సాధించి సత్తాచాటారు. 46 మంది విద్యార్థులకు 44 మంది విద్యార్థులయ్యారని కరస్పాండెంట్ పేడాడ ప్రతాప్‌కుమార్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ పేడాడ ప్రతాప్‌కుమార్

శ్రీవాణీ, సెయింటాన్స్ సత్తా..

ఆమదాలవలస: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆమదాలవలస పట్టణంలోని శ్రీవాణీ హైస్కూల్, సెయింటాన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు పొంది సత్తా చాటారు. శ్రీవాణీ హైస్కూల్‌కు చెందిన కిల్లి నిహారిక (588) మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్‌గా నిలించింది. ఇదే పాఠశాలకు చెందిన ఎస్.పవన్ 581 మార్కులు సాధించాడు. వీరికి పాఠశాల డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బి.నారాయణమూర్తి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. సెయింటాన్స్‌కు చెందిన ఎస్.గుణశేఖర్ (590) మార్కులు సాధించి సత్తాచాటాడు. విద్యార్థికి స్కూల్ ప్రిన్సిపాల్ వందన అభినందించారు.



ఎస్. పవన్‌కళ్యాణ్ (581)



శ్రీవాణీ హైస్కూల్‌లో కె.నిహారికను అభినందిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు

పొందూరు మండలంలో..

పొందూరు: మండలంలోని పదో తరగతిలో 743 మంది విద్యార్థులకు 550 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓలు జి.శ్రీరాములు, పి.రాజారావు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్లో 90 మందికి 83 మంది, పొందూరు ప్రభుత ఉన్నత పాఠశాలలో 192 మందికి 127 మంది, లోలుగు కేజీబీవీలో 39 మందికి 34 మంది, ఎంజేపీలో 29 మందికి 23 మంది, కింతలి జెడ్పీహెచ్‌స్‌లో 144 మందికి 130 మంది, లోలుగు జెడ్పీహెచ్ఎస్‌లో 105 మందికి 44 మంది, పిల్లలవలసలో 35 మందికి 26 మంది, తాడివలసలో 56 మందికి 46 మంది,తోలాపిలో 22 మందికి 20, రాపాక జెడ్పీహెచ్ఎస్‌లో 31 మందికి 13 మంది పాసయ్యారు. మోడల్ స్కూల్లో ఎం.వినీషకు 585 మార్కులు, పొందూరు హైస్కూల్లో పి.వెంకటసాయికిరణ్‌కు 583, కింతలిలో కె.రేణుకకు 583, కె.షర్మిలకు 582, పి.జయశీరకి 580, తాడివలసలో బొడ్డేపల్లి అంకితకు 579, బొడ్డేపల్లి అఖిలకు 576, కూన కీర్తికి 574, లహరికి 574 మార్కులు సాధించారు. వీరికి ఎంఈఓలు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



ఎం.వినీష (585)

కె.రేణుక (583)

కె.షర్మిల (582)

పి.జయశ్రీ (580)

పి.సాయికిరణ్ (583)